



గుంటూరు పశ్చిమలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి



గుంటూరు తూర్పులో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నసీర్



సంగం డెయిరీ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



గుంటూరులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్



గుంటూరు విద్యానగర్‌లోని పార్టీ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు



స్వాతంత్ర్య సమర యోధులను సత్కరిస్తున్న మంత్రి లోకేశ్, కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు

స్వాతంత్ర్య సంబరాలతో గురువారం జిల్లా పులకించింది. మువ్వన్నెల రెపరెపలు, జాతీయ జెండా రంగుల అలంకరణలతో పాఠశాలలు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, సంస్థలు నూతన శోభను సంతరించుకున్నాయి. చిన్నారుల నుంచి అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల వరకు పంద్రాగస్టు పండుగలో పాల్గొన్నారు. దేశభక్తిని చాటుతూ చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి చేయగా ఆయా కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. జిల్లాలోని పట్టణాలు, గ్రామాల్లో వాడవాడలా ప్రజలు పంద్రాగస్టు పండుగను వేడుకగా జరుపుకున్నారు. వాడవాడలా జాతీయ పతాకాల ఆవిష్కరణలు జరిగాయి. గుంటూరు పరేడ్ గ్రౌండ్‌లో, నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో, బాపట్లలో పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవాలు అట్టహాసంగా జరిగాయి. గుంటూరులో నారా లోకేశ్, పల్నాడులో నాదెండ్ల మనోహర్, బాపట్లలో గొట్టిపాటి రవి కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించి సందేశమిచ్చారు.

2047కి.. వికసిత ఆంధ్ర

- అక్టోబరు 2కి జిల్లా విజన్ రూపకల్పన
- అన్ని వర్గాల సమగ్రాభివృద్ధికి తోడ్పాటు
- 78వ స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి నారా లోకేశ్
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా వేడుకల నిర్వహణ



పోలీస్ పెరేడ్‌ను తిలకిస్తున్న మంత్రి నారా లోకేశ్



సాంస్కృతిక ప్రదర్శనలో మొదటి బహుమతిని అందజేస్తున్న లోకేశ్



జల జీవన్ మిషన్ ప్రగతి శకటం

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): దార్శనికతతో పని చేసే చంద్రబాబునాయుడు వికసిత భారత్ 2047 స్ఫూర్తితో వికసిత ఆంధ్రకు రూపకల్పన చేశారు. వికసిత ఆంధ్ర లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌ని అక్టోబరు 2వ తేదీ నాటికి రూపొందించి మహాత్మాగాంధీ జయంతి రోజున ఆవిష్కరిస్తాం.. అని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. 78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం గుంటూరులోని పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో అట్టహాసంగా జరిగాయి. తొలుత మంత్రి లోకేశ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఓపెన్ టాప్ వాహనంలో పరేడ్‌ని సందర్శించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. జిల్లాలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అమరావతి కోసం కేటాయించిన రూ.15 వేల కోట్లతో రాజధానిలోని ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 126 లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపునకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించామన్నారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వారికి అత్యవసర చికిత్స చేసేందుకు స్టెమి కార్యక్రమంలో భాగంగా 5 ఆస్పత్రుల్లో రూ.40 వేల ఖరీదైన ఇంజక్షన్లను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జరిగిన శకటాలు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత ప్రభుత్వ శాఖల వారీగా శకటాల ప్రదర్శన జరిగింది. మార్షల్ అనే పోలీసు జాగిలం మంత్రి లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఆకర్షించింది. మువ్వన్నెల రంగుల నీళ్లతో అగ్నిమాపక శాఖ శకటం స్ప్రే చేయడం ఆకట్టుకున్నది. సాంస్కృతిక ప్రదర్శనలో శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, హిందూ కాలేజ్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హైస్కూల్ విద్యార్థులకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి. శకటాల ప్రదర్శనలో రవాణా, అగ్నిమాపక, విద్యాశాఖలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభించాయి.

ప్రతిభావంతులకు ఉత్తమ పురస్కారాలు

విధి నిర్వహణల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి మంత్రి ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. 2021లో జరిగిన పోక్సో కేసుకు సంబంధించి 84 మంది నిందితులను అరెస్టు చేసినందుకు ఏఎస్పీ కే సుప్రజకు యూనియన్ హోం మినిష్టర్ మెడల్‌ని ప్రదానం చేశారు. ఆ తర్వాత మహబూబ్ బాషా(డీఎస్పీ), వీ పోతురాజు (విశ్రాంత డీఎస్పీ), టీవీ రత్నస్వామి (విశ్రాంత డీఎస్పీ), జీ బేబిరాణి, జీ వెంకటేశ్వరరావు (ఏఆర్ ఎస్ఐ), జీ వెంకటసుబ్బారావు (హెడ్ కానిస్టేబు ల్), ఎం కోటేశ్వర రావు (ఏఆర్ హెడ్ కానిస్టేబు ల్)లకు పోలీసు మెడల్స్‌ని ప్రదా నం చేశారు. యువ శాస్త్రవేత్తల అవార్డులు సాధించిన ముట్లూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు స్పెషల్ అవార్డులను అందజేశారు. జిల్లా అధికారుల కేటగిరిలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రకార్‌జైన్, ఏపీసీఆర్‌డీఏ ఎస్‌డీసీ బీమారావు, కేఆర్‌ఆర్‌సీ ఎస్‌డీసీ గంగరాజు, విపత్తుల నిర్వహణ శాఖ ఎస్‌డీసీ లక్ష్మీకుమారి, గుంటూరు ఆర్‌డీవో శ్రీకర్, జీఎంసీ అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మి, జిల్లా సమాచార అధికారి బిమల్‌కుమార్, డీఈవో శైలజ, డీఎస్‌వో కోమలి పద్మ, డ్వామా పీడీ ఉమాదేవి, ఉపాధి అధికారి రఘు, ఎస్టీ సంక్షేమ అధికారి శిరీష, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డీటీసీ షేక్ కరీంలకు ప్రశంస పత్రాలను మంత్రి అందజేశారు. యూబీఐ రీజనల్ హెడ్ జవహర్, ఎస్‌బీఐ ఆర్‌ఎం జగదీష్‌కుమార్, చైతన్య గ్రామీణ గోదావరి బ్యాంకు చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన సుమారు 200 మందికి పైగా ఉద్యోగులు/అధికారులకు ప్రశంస పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కే ఎస్ లక్ష్మణరావు, పంచుమర్తి కల్పన, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్‌అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్, కలెక్టర్ నాగలక్ష్మి, రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ్ త్రిపాఠి, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ భార్గవ తేజ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డీఆర్‌వో పెద్ది రోజా తదితరులు పాల్గొన్నారు.





స్వచ్ఛ గుంటూరు శకటం



మెప్మా శకటం



మంత్రి లోకేశ్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) ప్రభాకర్ జైన్, గంగరాజు, లక్ష్మీ కుమారి, పి శ్రీకర్, కే రాజ్యలక్ష్మి, టీ విమల్ కుమార్, పి శైలజ, పి కోమలి పద్మ, పి ఉమాదేవి, రఘు, ఎం శిరీష, టీ వేణుగోపాల్, షేక్ కరీం



మంత్రి లోకేశ్ నుంచి పోలీస్ శాఖ ప్రశంసాపత్రాలను అందుకుంటున్న (కుడి నుంచి ఎడమకు) సుప్రజ, మహబూబ్ బాషా, పోతురాజు, రత్న స్వామి, బేబీ రాణి, జి.వెంకటేశ్వర్లు, జీవీ సుబ్బారావు, కోటేశ్వరరావు



బాపట్ల: జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడీ, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

ఇది ప్రజాప్రభుత్వం

- బాపట్ల వేడుకల్లో మంత్రి గొట్టిపాటి

బాపట్ల(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది ప్రజా ప్రభుత్వమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బాపట్లలోని పరేడ్‌గ్రౌండ్స్‌లో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఆవిష్కరించిన అనంతరం రవికుమార్ ప్రసంగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును అధికారంలోకి రాగానే రద్దు చేశామన్నారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలోనే రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామని చెప్పారు. సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనువడి భార్య చీరాలకు చెందిన పింగళి రమాదేవిని, స్వాతంత్ర్య సమరయోధుడు యారం అంకయ్య భార్య యాజలి గ్రామానికి చెందిన యారం అన్నమ్మ, ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన మరుప్రోలు జశ్వంత్‌రెడ్డి తల్లి వెంకటేశ్వరమ్మ, తండ్రి శ్రీనివాసరెడ్డిలను మంత్రి సన్మానించారు. వివిధ విభాగాలు ఏర్పాటు చేసిన 17 స్టాల్స్‌ను మంత్రి సందర్శించారు



జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

లక్ష్యాల సాధనకు ప్రణాళిక

- పల్నాడు వేడుకల్లో మంత్రి మనోహర్

నరసరావుపేట(ఆంధ్రజ్యోతి): జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే ప్రగతి లక్ష్యాల సాధనకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నరసరావుపేటలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంణంలో గురువారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఆవిష్కరించిన అనంతరం మనోహర్ ప్రసంగించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఏటా 15 శాతం అభివృద్ధిని సాధించే దిశగా 2024-29 ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. 7,500 హెక్టార్లలో బిందు, తుంపర్ల సేద్యం అమలుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. గోదావరి పెన్నా నదుల అనుసందానంలో రూ.6020.15 కోట్లతో చేపట్టిన మొదటి దశ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నరసరావుపేటలోని క్రీడా ప్రాంగణంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఖేలో ఇండియా పథకం కింద రూ.4.50 కోట్లు మంజూరయ్యాయన్నారు.

బదిలీలకు.. రైట్ రైట్

- నెలాఖరు వరకు నిషేధం సడలింపు
- రేపటి నుంచి వివిధ శాఖల్లో బదిలీల సందడి
- విధివిధానాలను ఖరారు చేసిన సాధారణ పరిపాలనాశాఖ

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎప్పుడెప్పుడా అని ఉద్యోగులు ఎదురు చూస్తున్న సాధారణ బదిలీలకు అనుమతి వచ్చింది. ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని నెలాఖరు వరకు సడలిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో బదిలీల సందడి ప్రారంభం కానుంది. జిల్లా స్థాయి అధికారులతో పాటు ఆయా శాఖల్లోని సూపరింటెండెంట్లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, క్లాస్-4 ఉద్యోగులు బదిలీ కానున్నారు. కొత్త జిల్లాలు ఏర్పడినప్పటికి రాష్ట్రపతి గజిట్ పబ్లికేషన్ జరగనందున పాత జిల్లా ఆధారంగా ఎవ్వరినీ సొంత జిల్లాలకు బదిలీ చేయొద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2024 జూలై 31 నాటికి ఒకే స్టేషన్‌లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలి. ఇతర ఉద్యోగులంతా కూడా పరిపాలన సౌలభ్యం దృష్ట్యా బదిలీలకు అర్హులే. ఒక స్టేషన్ అంటే ఆ జిల్లాలో ఏ హోదాలో ఐదేళ్లుగా కొనసాగుతున్నా బదిలీ చేయాల్సిందే. దృష్టి లోపం ఉన్న ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. అలానే గిరిజన ప్రాంతాల్లో రెండేళ్ల కంటే ఎక్కువకాలం విధులు నిర్వహిస్తున్న వారికి కూడా ప్రాధాన్యం ఇస్తారు. 40 శాతం, అంతకంటే ఎక్కువ అంగ వైకల్యం ఉన్న వారికి, బుద్ధిమాంద్యం కలిగిన పిల్లలున్న వారికి కూడా ప్రాధాన్యం ఉంటుంది. మెడికల్ గ్రౌండ్స్ పైనా బదిలీలకు ప్రయార్టీ ఇస్తారు. వితంతువులు, భార్య, భర్త ఒకే ఊరిలో పని చేసేందుకు అవకాశం కల్పిస్తారు. గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్స్(అధ్యక్షుడు, సెక్రెటరి, ట్రెజరర్)లకు బదిలీ నుంచి మినహాయింపు ఉంటుంది. వీళ్లు మూడు సార్లు తొమ్మిదేళ్ల పాటు ఒక స్టేషన్‌లో కొనసాగవచ్చు. అయితే దీనిని అడ్డం పెట్టుకుని గుర్తింపు లేని సంఘాల నాయకులు కూడా బదిలీల నుంచి మినహాయింపు పొందుతున్నారని ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆఫీసు బేరర్స్ అన్న పదాన్ని ఎవరెవరికి వర్తిస్తుందనేది కూడా నిర్వచించాలని కోరుతున్నారు.



మంత్రి నారా లోకేశ్‌తో వైదికపై గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తగిన ప్రాధాన్యం

- గతంలో గ్యాలరీలోనే.. మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఈ దఫా వేదిక పైకి

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పోలీసు పరేడ్‌గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య వేడుకలు గతంలో జరిగిన ప్రతీసారి ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కేవలం వీఐపీ గ్యాలరీలో మాత్రమే కూర్చుని వీక్షించేవారు. అప్పట్లో ఇన్‌చార్జి మంత్రి, అధికారులు ఉండి కూడా వారిని వేదిక పైకి ఆహ్వానించేవారు కాదు. దాంతో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాసేపు ఉండి వెళ్లిపోయేవారు. ఈ దఫా మాత్రం మంత్రి నారా లోకేశ్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు వేదిక పైన సీట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దాంతో ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు, పంచుమర్తి కల్పన, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు గళ్లా మాధవి, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్‌లు వేదికపై ఆసీనులై మంత్రితో సంభాషించారు.

స్టాల్స్‌ని సందర్శించిన మంత్రి లోకేశ్.. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ని మంత్రి లోకేశ్ సందర్శించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్‌డీఏ, మెప్మా, డ్వామా, ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనార్టీ సంక్షేమశాఖలు, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు, ఏపీఎం ఐపీ, ఆయుష్, వ్యవసాయం, ఉద్యాన, మత్స్య, పశుసంవర్ధక శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా మహిళ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను, చేనేత వస్త్రాలను మంత్రి లోకేశ్ కొనుగోలు చేశారు. విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు, వీల్‌ఛైర్స్ అందజేశారు. ఏపీఎం ఐపీ ద్వారా స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అలానే స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను, మాజీ సైనికులతో మంత్రి లోకేశ్ ముచ్చటించారు.



ప్రారంభానికి సిద్ధంగా వున్న అన్న క్యాంటీన్

నేడే అన్న క్యాంటీన్ల ప్రారంభం

- రూ.15 రూపాయలకే మూడు పూటలా ఆహారం

గుంటూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల క్రితం వరకూ ఐదు రూపాయలకే పేదలకు పట్టెడన్నం అందించిన అన్న క్యాంటీన్లు జిల్లాలో తిరిగి ప్రారంభం కాబోతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం గుడివాడలో లాంఛనంగా అన్న క్యాంటీన్ ప్రారంభించారు. తొలి విడతలో ప్రారంభించనున్న 100 క్యాంటీన్లలో మిగిలిన 99 క్యాంటీన్లను శుక్రవారం ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో అన్న క్యాంటీన్లను జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించనున్నారు.

జోన్ పరిధిలో 39 క్యాంటీన్లు .. గుంటూరుజోన్ పరిధిలో మొత్తం 39 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపింది. అందులో గుంటూరు నగరం లోనే 8 క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు. వాటిలో 7 క్యాంటీన్లు తొలివిడతలోనే ప్రారంభించి పేదలకు ఐదు రూపాయలకే ఆహారం అందించనున్నారు. గుంటూరు పశ్చిమనియోజకవర్గంలోని పల్నాడు బస్టాండు, చుట్టుగుంట, మిర్చియార్డు, తూర్పు నియోజకవర్గంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్దనున్న రైతుబజార్, నల్లచెరువు రిజర్వాయర్ వద్ద, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అడవి తక్కెళ్లపాడులోని డీటీసీ కార్యాలయం వద్ద, నగరాలలోని ఐడీ ఆసుపత్రి వద్ద క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. ముందుగా పల్నాడు బస్టాండు వద్దనున్న అన్నక్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రారంభించను న్నారు. వాటితోపాటు మంగళగిరి పాత బస్టాండు, తాడేపల్లి, ఉండవల్లిలోని సీఎం ఇంటి వద్ద, రాష్ట్ర సచివాలయం వద్ద వున్న అన్న క్యాంటీన్లు కూడా అధికారులు ప్రారంభించనున్నారు.

త్యాగధనుల పోరాట ఫలం.. స్వాతంత్ర్యం



మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ కే.గంగాధరరావు, ఇతర అధికారులు

- స్వాతంత్ర్య పోరాట ఘట్టాలు యువతకు స్ఫూర్తిదాయకం
- సామాజిక ఇబ్బందుల కారణంగానే పేదరికం
- అమరావతి రాజధానితో యువతకు ఉజ్వల భవిష్యత్తు
- ఏఎన్‌యూ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు
- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం

పెదకాకాని, ఆగస్టు 15 :నేడు భారతదేశ స్వేచ్ఛా వాతావరణంలో మనగలగుతుందంటే దానికి ఎందరో మహానుభావుల త్యాగఫలం ఉందని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు తెలిపారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ఏఎన్‌యూ పరిపాలనా భవనం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన ఇన్‌చార్జి వీసీ మొదటగా జాతీయ జెండాను ఎగరవేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది, ఏన్నో ఏళ్ల పోరాడిన ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ముఖ్యంగా సిపాయిల తిరుగుబాటు, క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ, జలియన్ వాలాబాగ్ వంటి ఎన్నో పోరాట ఘట్టాలు చరిత్రలో నిలిచే ఉంటాయని, భావితరాలకు స్ఫూర్తినిస్తుంటాయని అన్నారు. నేడు మన దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతుందన్నారు. ప్రస్తుతం పాశ్చాత్య దేశాల్లో యువత సంఖ్య చాలా తక్కువ అని, ఈ పరిస్థితి కారణంగానే ఆయాదేశాలు ఇబ్బందితులు పడుతున్నాయన్నారు రానున్న పదేళ్లలో మనదేశం కూడా అదే పరిస్థితి తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల ద్వారా యువత మరింత చురుగ్గా వారి లక్ష్యాలను చేరుకుంటూనే, దేశ సమగ్రతను కాపాడేందుకు ముందుకు నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మేకిన్ ఇండియా నినాదం మంచి ఫలితాలనిస్తుందన్నారు. వస్తువుల ఎగుమతిలో మనస్థానం మెరుగైందన్నారు. ఐటీ, ఫార్మసీ రంగంలో ఎంతో వృద్ధి సాధించామన్నారు. కొన్నిరకాల సామాజిక ఇబ్బందుల కారణంగానే మనదేశంలో అనేక మంది పేదలున్నారని, ఆయా సామజిక ఇబ్బందుల సమస్యలను తొలగించినపుడే పేదరికాన్ని రూపుమాపకగలమని, అంతవరకు పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో ఆయా వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని సూచించారు. ఇద్దరుకుమించి పిల్లలు ఉంటే వారు స్థానిక ఎన్నికలలో పోటీకి అనర్హులు అన్న చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం మార్పులుచేస్తూ తీసుకున్న నిర్ణయం ఎంతో ఆహ్వానించతగినదన్నారు. నూతన రాజధాని అమరావతి నిర్మాణం ద్వారా ఎన్నో ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశాలున్నాయని, అనేక కంపెనీలు ఇక్కడ ప్రారంభం కానున్నాయని అలాగే బ్యాంకింగ్ రంగం, పరిశ్రమల రంగం,సేవల రంగం, ఫార్మసీరంగం, ఐటీ రంగం, నిర్మాణరంగం వంటి వాటిల్లో అపార ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. యువత వాటిని అందిపుచ్చుకొనే విద్య, నైపుణ్యాలను కలిగి ఉండాలన్నారు. జీవిత గమనంలో ఎన్నో ఒడిదొడుకులు ఉంటాయని వాటిని అధిగమించి ముందుకు సాగితేనే జీవిత లక్ష్యాలు నెరవేరుతాయని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రెక్టర్ ప్రొఫెసర్ కే.రత్న షీలా మణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జీ.సింహాచలం, డైరెక్టర్లు, కో-ఆర్డినేటర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణాలు పణంగా పెట్టి గెలిపించారు

- ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తాం
- వీలైనంత వేగంగా వరికపూడిశెల పూర్తి చేసి చూపిస్తాం
- నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు



మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, వేదికపై ఎమ్మెల్యే జూలకంటి

దుర్గి, ఆగస్టు 15: ఇటీవల ఎన్నికల్లో ప్రజలు ప్రేమతో పాటు ప్రాణాలు సైతం పణంగా పెట్టి తనను, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిని గెలిపించారని, అందుకు ప్రతిఫలంగా పల్నాడు ప్రజల కలలను నెరవేర్చుతానని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముటుకూరు గ్రామ సర్పంచ్‌గా దొండపాటి చెన్నయ్య ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బుగ్గవాగు నుంచి మాచర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీరు అందిస్తామన్నారు. పల్నాడు ప్రజల కల అయిన వరికపూడిశెలను సాధ్యమైనంత త్వర గా పూర్తిచేసి ప్రజలు రుణం తీర్చుకుంటామన్నారు. గ్రామస్థులు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయిశంకర్, లింగా బ్రహ్మయ్య, తోటకూర శ్రీనివాసరావు, లింగా రమేష్, చిరుమామిళ్ల కృష్ణయ్య, దుగ్గెంపూడి జానకి రామయ్య, పులి హరి, తోటకూర శ్రీనివాసరావు, రుద్రాల రవి, మేకల దాసు, కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న డీఆర్‌ఎం రామకృష్ణ

రైల్ విహార్‌లో స్వాతంత్ర్య వేడుకలు

- గౌరవ వందనం స్వీకరించిన డీఆర్‌ఎం రామకృష్ణ

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నల్లపాడు రైల్ విహార్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ జాతీయ జెండాని ఎగుర వేసి ఆర్‌పీఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే శాఖ దేశంలోని వేర్వేరు ప్రాంతాలకు చెందిన ప్రజలను కలుపుతుందని, అంతేకాకుండా ట్రేడ్, కామర్స్ సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఐదేళ్లలో గుంటూరు - బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని, సెప్టెంబరు నుంచి తొలిదశ పనులు కుక్కడం - నడికుడి మధ్యన ప్రారంభిస్తామన్నారు. ఎర్రుబాలెం - కొండపల్లి - అమరావతి - నంబూరు నూతన రైలు మార్గం రూ. 2,047 కోట్లతో నిర్మించేందుకు రైల్వేబోర్డు, నీతి ఆయోగ్ సంస్థలు డీపీఆర్‌ని ఆమోదించాయన్నారు. కార్యక్రమంలో గుంటూరు డివిజన్ ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఆశలత, ఏడీఆర్‌ఎం కే సైమన్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో రైల్వే టిక్కెట్ల కొనుగోలు

- అన్ని రైల్వేస్టేషన్లలో అమలు

గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే క్రమంలో రైల్వేశాఖ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకొంది. జనరల్ టిక్కెట్ కౌంటర్లలో ఇప్పటివరకు టిక్కెట్ తీసుకోవాలంటే సరిపడా చిల్లరతో నగదు చెల్లించాలి. బుకింగ్ క్లర్కు వద్ద చిల్లర ఉంటే ఇస్తారు. లేదంటే కాసేపు పక్కన ఉండమంటారు. దీని వలన ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ఒకపక్క రైలు బయలుదేరే సమయం సమీపిస్తుండటంతో చాలా సందర్భాల్లో చిల్లర వదిలేసి వెళ్లిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో టిక్కెట్ కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్‌తో పేమెంట్ చేసే పరికరాలను అన్ని రైల్వేస్టేషన్లలో రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని వలన ప్రయాణీకుడు ఏ స్టేషన్‌కి టిక్కెట్ కావాలని చెప్పగానే బుకింగ్ క్లర్కు ఆ వివరాలను సిస్టమ్‌లో ఎంటర్ చేసి క్యూఆర్ కోడ్‌ని జనరేట్ చేస్తారు. ప్రయాణీకుడు తన మొబైల్ ఫోన్ ద్వారా ఏ యూపీఐ యాప్ అయినా వినియోగించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి నగదు చెల్లింపు జరపగానే టిక్కెట్ జనరేట్ అవుతుంది. దానిని బుకింగ్ క్లర్కు ప్రయాణీకుడికి అందజేస్తారు. దీని వలన టిక్కెట్ కౌంటర్లలో చిల్లర సమస్యలు తప్పుతాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈవిధానం పారదర్శకతకి మైలురాయిగా నిలుస్తుందని, మాన్యువల్ నగదు చెల్లింపులనుంచి ఉపశమనం కలిగిస్తుందన్నారు.

నేటి నుంచి జోన్ -1కు సాగర్ నీరు..

నకరికల్లు, ఆగస్టు15: నాగార్జునసాగర్ కుడికాలువ పరిధిలోని ఆయకట్టుకు శుక్రవారం నుంచి సాగు నీరు విడుదల చేయనున్నట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు నాగార్జున సాగర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు కే.రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పమిడిపాడు బ్రాంచ్ కాలువ మినహా పల్నాడు, గుంటూరు జిల్లాలకు (జోన్-1) నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు.

సెప్టెంబరు మొదటి వారం నుంచి జోన్-2కు..

సాగర్ కుడికాలువ పరిధిలోని జోన్-2లో ఆయకట్టు భూములకు సెప్టెంబరు మొదటివారం నుంచి సాగునీరు విడుదల చేయనున్నట్టు కే.రవి తెలిపారు. ఈ ఆయకట్టు పరిధిలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని రైతులు ఉన్నారన్నారు. రైతులు నారు మళ్ళు, మిర్చి, పత్తి, ఇతర పంటలకు ఈ నీటిని వినియోగించుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా సహకరించాలని కోరారు.



రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

మాచర్ల రూరల్, ఆగస్టు 15: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ అధికారులు గురువారం ప్రాజెక్ట్ రెండు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. రెండు గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 16200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా సాగర్ జలాశయం నీటిమట్టం 590.00 అడుగులు ఉంది. ఇది 312.04 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 8023 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7518 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,988 క్యూసెక్కులు, రెండు క్రస్ట్ గేట్ల ద్వారా 16200, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, ఎల్‌ఎల్‌సీ ద్వారా 600 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 63,129 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 63,129 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ క్రస్ట్‌గేట్లకు జాతీయ జెండా రంగులతో లైట్లను అమర్చారు. రాత్రి వేళ ఇదెంతో ఆకర్షణీయంగా ఉంది.

డెంగీ లక్షణాలతో

అంగన్‌వాడీ కార్యకర్త మృతి



లక్ష్మీ (ఫైల్ ఫొటో)

బాపట్ల, ఆగస్టు 15 : బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మీ డెంగీ లక్షణాలతో మృతి చెందారు. అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ అవార్డు గ్రహీత పీవీఎస్.నాగరాజు భార్య లక్ష్మీ మృతి గురించి తెలుసుకున్న ఐసీడీఎస్ సిబ్బంది, రాజకీయపార్టీల నేతలు, ఫోటోగ్రాఫర్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆమెను గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూండగా ఆరోగ్యం విషమించి గురువారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమె మృతి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నేత అన్నం సతీష్ ప్రభాకర్ ముత్తాయిపాలెం వెళ్ళి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

ప్రపంచ స్థాయి డెయిరీలతో 'సంగం' పోటీ

- ఛైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు15: ప్రపంచ స్థాయి డెయిరీలతో సంగం డెయిరీ పోటీ పడే విధంగా అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. వడ్లమూడి సంగం డెయిరీ ఆవరణలో గురువారం 78వ స్వతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. మువ్వన్నెల జాతీయ పతాకాన్ని నరేంద్ర కుమార్ ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ సంగం డెయిరీ అభివృద్ధికి రైతులు, ఉద్యోగులు, కార్మికులు నిరంతరం పాటు పడుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో నూతన శాఖలను ఏర్పాటు చేసి సంగం డెయిరీని విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సంగం శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన 750 టన్నుల నాణ్యమైన పశు గ్రాస విత్తనాలను దేశంలోని వివిధ రాష్ట్రాల పాడి రైతులకు నేషనల్ డెయిరీ డెవలెప్‌మెంట్ బోర్డు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 160 టన్నుల పసు గ్రాస విత్తనాలను పాడి రైతులకు ఉచితంగా అందించామన్నారు. సంగం బ్రాండ్ ద్వారా చిరు ధాన్యాలు కూడా ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి చేయటానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులు రూపొందించి వినియోగదారులకు అందించటం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యమిస్తున్నట్లు ఛైర్మన్ నరేంద్ర కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సంగం డెయిరీ ఎండీ గోపాళకృష్ణన్, పాలకవర్గ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

త్యాగధనులను స్మరించుకోవాలి

- ట్రాన్‌కో ఏఈ పత్తిపాటి మంగయ్య
- ఆర్వీఆర్‌జేసీలో స్వాతంత్ర్య వేడుకలు



మాట్లాడుతున్న పత్తిపాటి మంగయ్య

గుంటూరు (విద్య), ఆగస్టు 15: స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన త్యాగధనులను యువత నిత్యం స్మరించుకోవాలని ట్రాన్‌కో ఏఈ పత్తిపాటి మంగయ్య అన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ కళాశాలలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రాన్‌కో పత్తిపాటి మంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను దేశాభివృద్ధి వినియోగించాలని కోరారు. జైకిసాన్, జైజవాన్ నినాదాలతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ, ఆర్అండ్‌డి డైరెక్టర్ డాక్టర్ కే.రవీంద్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులతో డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

విద్యార్థులతోనే మార్పు సాధ్యం

- స్వాతంత్ర్య వేడుకల్లో విజ్ఞాన్ వీసీ ఆచార్య పీ. నాగభూషణ్

గుంటూరు (విద్య), ఆగస్టు 15: దేశం అభివృద్ధి చెందాలంటే మార్పు అవసరమని, ఆ మార్ప విద్యార్థులతోనే సాధ్యమని విజ్ఞాన్ యూనివర్శిటీ వీసీ ఆచార్య పీ.నాగభూషణ్ అన్నారు. గురువారం వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్శిటీలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వీసీ నాగభూషణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యాలు పెంపొందాలని, రానున్న పదేళ్ళలో దేశం అభివృద్ధి పథాన పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ పాల్గొన్నారు.



విద్యార్థులతో భాష్యం రామకృష్ణ

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

- భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ

గుంటూరు (విద్య),ఆగస్టు15: ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని ఉన్నతంగా ఎదగాలని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. గురువారం భాష్యం బ్లూమ్స్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని సూచించారు. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన త్యాగధనుల్ని విస్మరించరాదని, వారిని నిత్యం స్మరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్‌ఈవో వరలక్ష్మీ, ప్రిన్సిపాల్ గిరిజారాణి, కవిత తదితరులు పాల్గొన్నారు. తొలుత భాష్యం రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



రేంజ్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

రేంజ్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

గుంటూరు, ఆగస్టు 15: గుంటూరు రేంజ్ ఐజీ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి జాతీయ పతాకావిష్కరణ చేసి వందన సమర్పణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పోరాటం ఫలితంగా స్వాతంత్ర్యం లభించిందని, వారి పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాలన్నారు. అనంతరం కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఏఆర్ డీఎస్పీ శాంతకుమార్, ఆర్ఐలు శ్రీనివాసరావు, శ్రీహరిరెడ్డి, బ్రహ్మానందం, మినిస్టరియల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విజృంభిస్తోన్న డయేరియా

- క్రోసూరు మండలం, హసానాబాద్‌లో మొత్తం తొమ్మిది కేసులు..
- ఇంటింటి సర్వే చేపట్టిన వైద్య ఆరోగ్య సిబ్బంది



హసానాబాద్‌లో ఇంటింటి సర్వేలో పాల్గొన్న వైద్య ఆరోగ్య సిబ్బంది

క్రోసూరు, ఆగస్టు 15: క్రోసూరు మండలం హసానాబాద్‌లో డయేరియా విజృంభిస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మండలంలోని అన్ని గ్రామాల ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్లు, కమ్యూనిటీ హెల్త్ అధికారులు, ఆషా వర్కర్లు విస్తృతంగా ప్రతి ఇంటికి తిరిగి సర్వే నిర్వహించారు. ఇప్పటివరకు గ్రామంలో తొమ్మిది డయేరియా కేసులు నమోదైనట్టు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. విరోచనలు అవుతున్న వారి మూత్ర నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపినట్టు వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్‌సాద్ తెలియ జేశారు. అనుమానితుల వద్ద నుంచి కూడా నమూనాలు సేకరించారు. గ్రామంలోపారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. మురుగు కాలువల్లో ఎబాట్ ద్రావణాన్ని, గ్రామం మొత్తం బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించినట్టు, మూడు చేతిపంపు బోరింగ్‌లను సీజ్ చేసినట్టు వైద్య ఆరోగ్య సిబ్బంది తెలిపారు. తెలిపారు. గ్రామంలోని ప్రైవేట్ మంచి నీటి ప్లాంట్ నుంచి కూడా నీటి నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపినట్టు డాక్టర్ మహమ్మద్‌సాద్ తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పూర్తి సమాచారాన్ని సేకరించినట్టు, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నట్టు ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించటానికి అవసరమైన అన్ని రకాల మందులను వైద్యశిబిరంలో సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.86
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	98, 107,118
చికెన్ విత్ స్కిన్	190.00
చికెన్ స్కిన్ లెస్	200.00

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఆదిత్రి ఏవోకా ప్రాజక్ట్స్ కార్యాలయంలో ..



జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న హైకోర్టు జడ్జీ జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు తదితరులు

గుంటూరు, ఆగస్టు 15: నగరంలో ఆదిత్రి వారిచే నిర్మించిన ఆదిత్రీ ఎక్సోటిక, ఆదిత్రీ ఏవోకా ప్రాజెక్ట్‌లో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు చేతుల మీదగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆదిత్రీ కంపెనీ డైరెక్టర్ మాదాల శ్రీనివాస్‌బాబు హాజరయ్యారు. ఈ రెండు ప్రాజెక్ట్‌లో నివాసం ఉంటున్న అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

భారతీ కన్స్యూమర్ కంపెనీలో ..



భారతీ కన్స్యూమర్ కంపెనీలో జాతీయ పతాకాలతో సిబ్బంది

గుంటూరు, ఆగస్టు 15: భారతీ కన్స్యూమర్ కేర్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్, డైరెక్టర్ ఎ మాణిక్యవేల్ ఆధ్వర్యంలో కంపెనీ వర్కర్లు, సిబ్బంది అందరూ జాతీయ పతాకావిష్కరణకు హాజరయ్యారు. కంపెనీ ప్రొడక్షన్ మాస్టారు సీ ముత్తు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సుమేధాలో స్కూల్లో..



స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

గుంటూరు(విద్య),ఆగస్టు 15: స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధా స్కూల్లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి కల్నల్ గద్దె వెంకటబదిరీ శివ శంకర్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖరరెడ్డి, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీమేధాలో....

స్థానిక కొత్తపేటలోని శ్రీమేధలో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంస్థల చైర్మన్ అన్నా నందకిషోర్ జెండాను ఆవిష్కరించారు. సమరయోధుల త్యాగాలను విద్యార్థులు స్మరించుకోవాలని, వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా ఫలాలు అనుభవిస్తున్నామని తెలిపారు.

లిటిల్‌స్టెప్స్ స్కూల్లో..



స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

స్థానిక విద్యానగర్‌లోని లిటిల్‌స్టెప్స్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గంటా శ్రీనివాసరావు జెండాను ఆవిష్కరించారు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెయింట్ లారెల్స్‌లో..

ఆర్టీసి కాలనీలోని సెయింట్‌లారెల్స్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు శివయ్య, గిరిధర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు నైతిక విలువల్ని పెంపొందించుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సాయి శ్రీకర్, భవ్యశ్రీ, కార్యదర్శి మేకల రవీంద్రబాబు, శేషకుమారి తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ మహిళా డిగ్రీ కళాశాలలో..

స్థానిక లక్ష్మీపురంలోని అభ్యుదయ మహిళా డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ బీఎస్ఆర్‌కే ప్రసాద్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రోహిణీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఏసీఎంఈ స్కూల్లో..

స్థానిక పొత్తూరు సమీపంలోని ఏసీఎంఈ స్కూల్లో 78వ స్వాతంత్ర్య వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిల్డ్రన్ స్పెస్ క్లబ్ ప్రతినిధి శాంతమూర్తి, డైరెక్టర్ నందమూరి సాగర్‌కృష్ణ, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీపూజితలో..

పట్టాభిపురంలోని శ్రీపూజిత స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్, మార్చ్‌పాస్ట్, ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ కంచర్ల పద్మావతి మాట్లాడుతూ దేశ ఔన్నత్యం పెంపొందించేలా విద్యార్థులు కృషి చేయాలని, సామాజిక రుగ్మతల్ని అరికట్టడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కన్నా స్కూల్‌లో..



జెండాను ఎగుర వేస్తున్న కన్నా మాస్టారు

స్థానిక రైలుపేటలోని కన్నా స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వైభవంగా నిర్వహించారు. సంస్థల డైరెక్టర్ కన్నా మాస్టారు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశం కోసం మహనీయులు చేసిన త్యాగాలను విద్యార్థులు స్మరించుకోవాలని, వారి స్ఫూర్తిని కొనసాగించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో.....



విద్యార్థుల ప్రదర్శనలు....

స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ సైనికుల సాంబశివరావు, న్యూరాల జిస్టు డాక్టర్ సౌమ్య ముఖ్య అతిథిలుగా విచ్చేసి మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దేశభక్తిభావాలను పెంపొందించుకోవాలని,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ ఎస్ ఫ్రాన్సిస్‌రెడ్డి, డైరెక్టర్ ఆరోన్‌రెడ్డి, ఎస్ జోసఫ్‌రెడ్డి,ప్రిన్సిపల్ అమీనాబేగం,వైస్ ప్రిన్సిపల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

గుంటూరు, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలు పురస్కరించుకుని ప్రతిభ కలిగిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కొత్తపేట శ్రీ జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో 2023-24న పది పరీక్షలలో 540 పైగా మార్కులు సాధించిన ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.2 వేల నగదు, మెమెంటో, సర్టిఫికెట్‌లను 1990-91 సంవత్సరం పూర్వ విద్యార్థులు (హెల్పింగ్ హ్యాండ్స్) అందజేశారు. ముందుగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ ఫర్హానా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కట్టా సుధారాణి, ఎన్‌సీసీ మాస్టర్ నాగార్జున, పూర్వ విద్యార్థులు కొడాలి ప్రసాద్, బి.పార్థసారధి, రామ్‌కిషోర్, ఎ.అనిల్, ఎం.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు సిటీ వార్తలు



గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 78వ భారత స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర మానవ వనరుల, విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఘన స్వాగతం లభించింది. గుంటూరు తూర్పు, పశ్చిమ, తాడికొండ ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్‌కుమార్, జోన్- 5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

ఘనంగా మువ్వన్నెల పండగ

● స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

గుంటూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో 78వ స్వాతంత్ర్యదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలో జరిగిన పలు కార్యక్రమాల్లో గుంటూరు తూర్పు, పశ్చిమ, తాడికొండ, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు పాల్గొని త్రివర్ణ పతకాలను ఆవిష్కరించారు. నగరంలో పలు చోట్ల తెలుగు తమ్ముళ్లు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పండ్లు, మిఠాయిలు, పుస్తకా లు, సరుకులు, చీరెలు పంచి సందడి చేశారు.



తారకరామనగర్‌లోజాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న నిమ్మల శేషయ్య



జెండా ఆవిష్కరించిన కోవెలమూడి, డేగల

పార్టీ జిల్లా కార్యాలయంలో..

టీడీపీ గుంటూరు జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ తదితరులు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురేశారు. కార్యక్రమంలో పిల్లి మాణిక్యరావు, మద్దిరాల ఇమ్మానుయేల్, గుంటుపల్లి శేషగిరిరావు, కంచర్ల శివరామ య్య, కల్లూరి శ్రీనివాసరావు, అన్నాబత్తుని జయలక్ష్మి, చుక్కపల్లి రమేష్, రావిపాటి సాయికృష్ణ, వేములకొండ శ్రీనివాస్, తాళ్ళ వెంకటేష్ యాదవ్, కొల్లి అనిల్‌కుమార్, పప్పుల దేవదాస్, కొనకళ్ల సత్యనారాయణ, మేళం సైదయ్య, ఘంటసాల సోమశేఖర్, షేక్ చిన్న బాజి, దాసరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు తూర్పులో..

స్వాతంత్ర ఫలాలు పేదలకు అందించేది కూటమి ప్రభుత్వమేనని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని పలుచోట్ల ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు.

● జోన్ 5 ఇన్‌చార్జ్, నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర (నాని) గుంటూరు పశ్చిమలోని పలు డివిజన్లలో జెండా ఎగుర వేశారు. కార్యక్రమంలో పలు డివిజన్ పార్టీ అధ్యక్షుడు, నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక 43వ డివిజన్లో కొమ్మినేని సుబ్బాయమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో 200 మంది పేద మహిళలకు చీరలు, 150 మంది బాల బాలికలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొమ్మినేని సోదరులు వారి తల్లి జ్ఞాపకార్థం పేదలకు సాయం చేయటం అభినందనీయమన్నారు.

కేంద్ర సహాయ మంత్రి కార్యాలయంలో..

గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సీనియర్ వైద్యులు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నగర కార్యాలయంలో.. పుస్తకాలు, సరుకుల పంపిణీ

ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యమని టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. అనాధ, పేద విద్యార్థులకు పుస్తకాలు, 2 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి కేక్‌ను కట్ చేసి అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో..

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ చైర్మన్ డేగల ప్రభాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు అచ్చెంశెట్టి అన్వేష్ కుమార్, సాయి రాజశేఖర్ కాసుల, తేజస్వి జల్లేపల్లి తదితరులు పాల్గొన్నారు.

తారకరామానగర్‌లో..

గుంటూరు తారక రామనగర్లోని మున్సిపల్ పార్క్ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవంలో టీడీపీ నేత నిమ్మల శేషయ్య పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో కేఏస్ పార్థసారథి, పి.శివాజీ, శ్రీమతి పూజిత, డాక్టర్ సోమశేఖర్ , కార్పొరేటర్ బుజ్జి, వికాస్ శంకరరావు, పార్క్ కమిటీ మెంబెర్స్, వివా స్కూల్ యాజమాన్యం, స్కూల్ టీచర్‌లు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ద్వారా దేశభక్తి పెంపొందుతుంది : కమిషనర్

గుంటూరు(కార్పొరేషన్), ఆగస్టు 15 : హర్ ఘర్ తిరంగా ద్వారా ప్రతి ఒక్కరి లో దేశభక్తి భావాన్నిపెంపొందుంతుందని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు 200 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, డిప్యూటీ కమిషనర్లు సీహెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.వెంకట లక్ష్మీ, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎస్ఈ. శ్యాంసుందర్, వివిధ విభాగాల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లాడ్జి సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు, అధికారులు

● గుంటూరు(కార్పొరేషన్), ఆగస్టు 15 : ఎందరో ప్రాణ త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్నస్వేచ్ఛ, స్వాతంత్ర్యమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, నగరపాలక సంస్థ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గుంటూరు నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, జిన్నా టవర్ సెంటర్, ఎన్టీఆర్ స్టేడియంలో జెండా ఆవిష్కరణ చేసి, ఎన్‌సీసీ విద్యార్థుల పెరేడ్ తిలకించి, గౌరవ వందనం స్వీకరించి, విధుల్లో ప్రతిభ కనబరచిన నగర పాలకసంస్థ ఉద్యోగులకు, ప్రజారోగ్య కార్మికులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హిమని సెంటర్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.వెంకట లక్ష్మి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎస్ఈ ఎం.శ్యాం సుందర్, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి, ఏడిహెచ్ రామారావు, మేనేజర్ ప్రసాద్, డీఈఈ మహ్మద్ రఫిక్, ఎన్‌సీసీ అధికారి ప్రభాకర్, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● గుంటూరు(కార్పొరేషన్), ఆగస్టు 15 : స్వాతంత్ర సమరయోధుల జీవితం నేటి యువతకు ఆదర్శమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. గురువారం పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో జరిగిన వేడుకలలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ వేడుకలలో రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు, పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, పాఠశాల కమిటీ వైస్ ప్రెసిడెంట్ సూర్యదేవర హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య సభ్యులు మదమంచి రవీంద్ర, గీంజుపల్లి వరప్రసాదరావు, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆలోకం పెద్దబ్బయ్య, జొన్నలగడ్డ రామారావు, నాగార్జున యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ రావెల సాంబశివరావు, పాటిబండ్ల నరేంద్ర, పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ...



జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

గుంటూరు, ఆగస్టు 15 : స్వాతంత్ర్య వేడుకలు జిల్లా పోలీసు కార్యాల యంలోనూ, జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలోనూ ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ రెండు చోట్ల జాతీయ పతాకావిష్కరణ చేసి, వందన సమర్పణ చేసారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎందరో అమరవీరులు చేసిన ఎనలేని త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డివిజన్ ఏఎస్పీ నిచికేట్ షేల్కి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వి రమణమూర్తి, క్రైమ్ అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఎఆర్ డిఎస్పి శాంత కుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఆనంద్, ఆర్ఐలు శ్రీనివాసరావు, శ్రీ హరి రెడ్డి, బ్రహ్మానందం, డిపిఓ ఎ.ఓ వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● సీఐడీ రీజనల్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏపీ సీఐడీ ఏడీ సెల్ ఎస్పీ పి.అనిల్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగరవేసి వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో సీఐడీ ఇన్‌స్పెక్టర్లు తిరుమలరావు, సత్యనారాయణ, విక్టర్, శివరామకృష్ణ, ఎస్.ఐ లు, సిబ్బంది, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో వేడుకలు

గుంటూరు, ఆగస్టు 15: స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ కోర్టు రోడ్డులోని డీసీఎంఎస్, బ్రాడీపేటలోని డీసీసీబీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం బిజినెస్ మేనేజర్ డి హరిగోపాల్, కార్యాలయ మేనేజర్ కె శ్రీనివాసరావు తదితరులున్నారు.

● రాజీవ్‌గాంధీభవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉడా మాజీ చైర్మన్ వణుకూరి శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు. జిన్నాటవర్ సెంటర్‌లోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో చాంబర్ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎల్‌వీ వీరాంజనేయులు, అన్నా పూర్ణచంద్రరావు తదితరులున్నారు.

● సంగడిగుంటలోని విద్యుత్‌భవన్‌లో గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ ఆవుల మురళీకృష్ణయాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వివిధ కేటగిరీల్లోని 21 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఎస్ఏవో పాశం రామిరెడ్డి, టెక్నికల్ ఈఈ శ్రీనివాసరెడ్డి, ఏడిఈ ఖాన్, సురేష్‌బాబు తదితరులున్నారు.

● జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు చుట్టుగుంట వాకింగ్ ట్రాక్, ఏటి అగ్రహారం, హౌసింగ్ బోర్డు, జీటీ రోడ్డు ప్రాంతాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దాసరి వెంకటేశ్వరరావు, పి.నరసింహరావు, భూషయ్య, కిషోర్, ఎం. శ్రీనివాసరావు, మాధవరావు ఉన్నారు.

● కన్నావారితోటలోనున్న సెంట్రల్ జీఎస్టీ కార్యాలయంలో కమిషనర్ సాధు నరసింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పలువురు ఉద్యోగులకు కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, ఏసీలు నాగరాజు, రవికుమార్, సూపరింటెండెంట్‌లు గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్, మూర్తి, నవీన్, సురేష్, ఈశ్వర్, చిట్టి తదితరులున్నారు.

● గుంటూరు సిటీ, ఆగస్టు 15: ది గుంటూరు జిల్లా ల్యాబ్ అండ్ ఎక్సరే ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీపురంలోని అసోసియేషన్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి పాల్గొని జాతీయ జెండాని ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ బి.వి సుధీర్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి, సెక్రెటరి తాడేకోరు శ్రీహరిబాబు, నగర అధ్యక్షుడు వెంకట లక్ష్మణ్, నేషనల్ కృష్ణ, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● గుంటూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ అమరావతి బెంచ్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. అరండల్‌పేట ఒకటో లైనులోని ట్రిబ్యునల్ ఆవరణలో జ్యూడీషియల్ మెంబర్ సత్య భామ జాతీయ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిజిస్ట్రార్ కే రాజేంద్రప్రసాద్, అడ్వకేట్‌లు పాల్గొన్నారు.

మార్కెట్లో శ్రావణ మాసం కొనుగోళ్ల కోలాహలం



బ్రాడీపేటలో పూలు కొనుగోళ్ళ సందడి

గుంటూరు, ఆగస్టు 15: నగరంలో శ్రావణ మాసం సందడి నెలకొన్నది. శ్రావణ మాసం అందునా వరలక్ష్మీ వ్రతం కావటంతో ముందురోజే గురువారం నగరంలో పెద్ద ఎత్తున కొనుగోళ్ళ కోలాహలం కనిపించింది. ఇందులో భాగంగా గురువారం నగరంలో ప్రధాన ప్రాంతాలైన మార్కెట్ సెంటర్, లాలాపేట, పూల మార్కెట్, బస్టాండ్ రైతుబజారు, బ్రాడీపేట, గుజ్జనగుండ్ల సెంటర్, కొరిటపాడు సెంటర్, బృందావన్‌గార్డెన్స్ ప్రాంతాల్లో పూజా సామాగ్రీ కొనుగోళ్ళు పెరిగాయి. ఇదే అదునుగా పూజా సామగ్రి ధరలకు రెక్కలొచ్చాయి. పూలు, కొబ్బరికాయలు, పండ్ల ధరలు కూడా పెంచేశారు.

నాట్కో ట్రస్ట్‌కు 'బెస్ట్ హెల్త్ కేర్ సర్వీస్ అవార్డ్'

● మంత్రి లోకేశ్ నుంచి అవార్డు అందుకున్న సదాశివరావు

గుంటూరు (మెడికల్) ఆగస్టు 15: జిల్లా వైద్య ఆరోగ్య రంగంలో నాట్కో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి లోకేష్ ప్రశంసించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో జిల్లా హెల్త్ కేర్ సర్వీస్ అవార్డును నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ (కార్పొరేట్ వ్యవహారాలు) నన్నపనేని సదాశివరావుకు అందజేశారు. సదాశివరావుతో పాటు ప్రభుత్వాస్పత్రిలోని నాట్కో కేన్సర్ సెంటర్ సమన్వయకర్త యడ్లపాటి అశోక్ కుమార్ కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా నాట్కో సేవలను మంత్రి లోకేష్ అభినందించారు. నన్నపనేని సదాశివరావు విలేకర్లతో మాట్లాడుతూ అతి త్వరలో ప్రభుత్వాస్పత్రిలో నాట్కో కేన్సర్ సెంటర్ విస్తరణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.

స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. తొలుత టీడీపీ నియోజకవర్గ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆమె ఆ తరువాత పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్, ఏటి అగ్రహారంలోని ఎస్‌కే బీఎం హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి లోకేశ్‌తో కలిసి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అయిందని, మనందరం స్వాతంత్ర్య ఫలితాలు అనుభవిస్తున్నాం అంటే అది ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమని కొనియాడారు. రాష్ట్రంలో కూడా ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారని, వారి త్యాగాలు గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.



గుంటూరు పశ్చిమలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

మైనార్టీల సమస్యలపై గళం విప్పిన లాల్ జాన్‌బాషా : గల్లా మాధవి

మైనార్టీల సమస్యలపై లాల్ జాన్‌బాషా జాతీయస్థాయిలో తన వాణిని వినిపించారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. గురువారం లాల్ జాన్‌బాషా వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మాధవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ ఎస్‌కే లాల్ జాన్‌బాషా మైనార్టీల కోసం కృషి చేశారని అన్నారు.

లాల్ జాన్ బాషా ఆదర్శనీయుడు: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు సిటీ, ఆగస్టు 15 : లాల్ జాన్ బాషాది మహోన్నత వ్యక్తిత్వమని, ఆయన రాబోయే తరాలు కూడా గుర్తుంచుకోవాల్సిన ఆదర్శనీయుడని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. లాల్ జాన్ బాషా పదకొండో వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన అకాల మరణం ఆయన కుటుంబానికే కాక ముస్లిం సమాజానికి, టీడీపీకి తీరని లోటని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చిష్టి, మీరావలి, సలీమ్, హఫీజ్, జాదా భాయ్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

లంకపల్లి శ్రీనివాసరావుకు ప్రశంసాపత్రం



మంత్రి లోకేశ్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న లంకపల్లి శ్రీనివాసరావు

గుంటూరు, ఆగస్టు 15: అమరావతి రోడ్డు గోరంట్లలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లంకపల్లి శ్రీనివాసరావు ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీస్‌పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ నుంచి లంకపల్లి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గతంలో జీజీహెచ్‌లో డాక్టర్ గోఖలే నేతృత్వంలో జరిగిన గుండె మార్పిడి ఆపరేషన్స్ సేవలందించటంతో పాటు కిడ్నీ, మోకీలు మార్పిడి ఆపరేషన్‌లు, నాట్కో ట్రస్ట్ సేవలు విస్తృత పరచటంలో లంకపల్లి విశేష సేవలందించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, పరిపాలానాధికారి, సహచర ఉద్యోగులు శ్రీనివాసరావుకు అభినందనలు తెలియజేశారు.

దేశాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడాలి

● శ్రేష్ఠ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ గొట్టిపాటి నాగార్జున
● కేఎల్‌పీలో ప్రారంభమైన రోబోటిక్ సైన్స్ ఎక్స్‌పో



ఎగ్జిబిషన్ తిలకిస్తున్న డాక్టర్ నాగార్జున తదితరులు

గుంటూరు(విద్య), ఆగస్టు 15: దేశ అభ్యున్నతికి సాంకేతిక పరిజ్ఞానం దోహదపడాలని ఈ దిశగా విద్యార్థులు కృషి చేయాలని శ్రేష్ఠ హాస్పిటల్ డైరెక్టర్ గొట్టిపాటి నాగార్జున అన్నారు. గురువారం జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ స్కూల్లో రోబోటిక్ సైన్స్ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఏఐ కోడింగ్, మిషిన్ లెర్నింగ్ వంటి సాంకేతికతపై ఆధారపడి ఉందని భవిష్యత్తులో ఆయా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతం కానున్నాని తెలిపారు. వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో రోబోటిక్ పాత్ర విస్తృతం కానుందని తెలిపారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవాల్లో డాక్టర్ గొట్టిపాటి నాగార్జున పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ రత్తయ్య పాల్గొన్నారు.

లింగంశెట్టికి దేశభక్తుడు పురస్కారంతో సత్కారం

గుంటూరు, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావును ఉత్తమోత్తమ దేశభక్తుడిగా పురస్కారంతో సత్కరించారు. సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ నిరాడంబరుడు, నిస్వార్థపరుడు, ఉత్తమ దేశభక్తుడిగా లింగంశెట్టి నిసలైన గాంధేయవాదన్నారు. కార్యక్రమంలో చంద్రయ్య, ఆర్వీ సింగరయ్య, సదాశివం, హరి, మురళీకృష్ణ తదితరులున్నారు.

మానవత్వం చాటుకున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

● డివైడర్‌పై పడి ఉన్న వ్యక్తిని నిర్మల్ హృదయ్‌కు తరలింపు

గుంటూరు, ఆగస్టు 15 : డివైడర్‌పై పడి ఉన్న వ్యక్తిని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నిర్మల్ హృదయ్‌లో చేర్పించి మానవత్వం చాటుకున్నారు. జీజీహెచ్ జనరల్ హాస్పిటల్ డివైడర్ పక్కన గుర్తుతెలియని సుమారు 60 సంవత్సరాల వ్యక్తి నిస్సహాయ దీనస్థితిలో ఉండగా సహృదయ సేవా సంస్థ నిర్వాహకుడు శుద్ధపల్లి రవీంద్ర బాబు, పచ్చల కోటేశ్వరరావు, వాసవి సేవా సంస్థ ప్రతినిధి ఏల్చూరి సురేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మీరావలి తదితరులు వెంటనే అత డిని బ్రాడీపేటలో గల నిర్మల్ హృదయ్ ఆశ్రమంనకు తరలించారు.

చైతన్య గోదావరి, యూనియన్ బ్యాంకులకు అవార్డుల పంట

గుంటూరు సిటీ, ఆగస్టు 15 : జిల్లాలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ సన్న, చిన్న కారు, కౌలుదారు రైతులకు అత్యధిక రుణాలు మంజూరు చేసిన చైతన్య గోదావరి బ్యాంకు చైర్మన్ కె. ప్రమోద్ కుమార్‌రెడ్డికి మంత్రి లోకేశ్ అవార్డును అందజేశారు. అలాగే డీసీసీ, డీఎల్ఆర్‌సీ కన్వీనర్‌గా జిల్లా రుణ ప్రణాళికలో నిర్దేశిత లక్ష్యాలను చేరుకొని, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుంటూరు రీజనల్ హెడ్, డీజీఎం జవహర్ అవార్డును అందుకున్నారు.

ఎన్‌సీఈఆర్‌టీ 'ప్రయాస్' పోటీ



న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్&ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ సైన్స్ అండ్ మేథమెటిక్స్(డీఈఎస్‌ఎం)- 'ప్రమోషన్ ఆఫ్ రీసెర్చ్ ఆటిట్యూడ్ ఇన్ యంగ్ అండ్ యాస్పిరింగ్ స్టూడెంట్స్(ప్రయాస్) 2024 స్కీమ్' గైడ్‌లైన్స్ విడుదల చేసింది. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్స్, మేథమెటిక్స్ విభాగాల్లో ఆసక్తిని కలిగించి పరిశోధనల దిశగా ప్రోత్సాహాన్ని అందించేందుకు ఈ ప్రోగ్రామ్‌ని ఉద్దేశించారు. ఇందులో భాగంగా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పరీక్షించి వారి సృజనాత్మకతను పెంపొందించేలా పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు తమ ప్రాంతాల్లోని ప్రధాన సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి శాస్త్రీయంగా పరిశోధనలు చేయాలి. ఇందుకు తమ పాఠశాల ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకోవచ్చు.

తమ పరిశోధనల వివరాలతో ప్రాజెక్ట్ ప్రపోజల్‌ను సంస్థ ఈ మెయిల్‌కు పంపాలి. ప్రాజెక్ట్ వర్క్ వ్యవధి ఏడాది. అవసరం మేరకు మరో ఆర్నెల్లు పొడిగించే వీలుంది. నిబంధనల ప్రకారం పూర్తిచేసిన ప్రాజెక్ట్ పరిశోధన పత్రాలను ఎన్‌సీఈ ఆర్‌టీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.

అర్హత: తొమ్మిది నుంచి పదకొండో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. దరఖాస్తు నాటికి విద్యార్థుల వయసు 14 నుంచి 18 ఏళ్ల మధ్య ఉండాలి. ఒకరు లేదా ఇద్దరు విద్యార్థుల గ్రూప్ తమ టీచర్, హెచ్‌ఈఐ సహకారంతో రీసెర్చ్ చేయవచ్చు. తొమ్మిది నుంచి పన్నెండోతరగతి వరకు సైన్స్/ఫిజిక్స్/కెమిస్ట్రీ/మేథమెటిక్స్ బోధించే పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) గైడ్‌గా వ్యవహరించవచ్చు. ఒక పాఠశాల నుంచి ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి.

- **దరఖాస్తు సబ్మిషన్‌కు చివరి తేదీ:** ఆగస్టు 25
- **దరఖాస్తుల స్క్రీనింగ్:** ఆగస్టు 31
- **ప్రాజెక్ట్ ప్రపోజల్ సెలెక్షన్‌కు చివరి తేదీ:** సెప్టెంబరు 5
- **జ్యూరీ ఎంపిక చేసిన ప్రాజెక్ట్‌ల సమాచారం:** సెప్టెంబరు 10న
- **ప్రాజెక్ట్ రీసెర్చ్ వర్క్ ప్రారంభం:** సెప్టెంబరు 15 నుంచి
- **ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసేందుకు చివరి తేదీ:** 2025 సెప్టెంబరు 14
- **ప్రాజెక్ట్ రిపోర్ట్ సబ్మిషన్:** 2025 సెప్టెంబరు 20
- **ఈ మెయిల్ ఐడీ:** prayaasncert@gmail.com
- **వెబ్‌సైట్:** ncert.nic.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/W6jLfS4లో చదవండి.

దిక్సూచి DIKSUCHI

SCHOLARSHIP ALERT

Corteva Agriscience

Description: An initiative of Corteva Agriscience India Pvt. Ltd., this program aims to provide financial assistance to meritorious students pursuing postgraduate, doctoral or undergraduate courses in the area of agriculture, as well as students in Classes 11 and 12 with STEM subjects.
Eligibility: Female students in postgraduate (MBA/ M.Sc./ M.Tech.), doctoral, or undergraduate courses, as well as for those in Classes 11 and 12 with STEM subjects (government/private schools).
- The applicant's annual family income must be 6,00,000 or less. Students from across India can apply. Children of employees of Corteva & Buddy4Study are not eligible.

Prizes & Rewards:
- For PG students: INR 50,000
- For UG students: INR 25,000
- For school students: INR 10,000

Last Date to Apply: 13-09-2024
Short Url: www.b4s.in/aj/CASP4

Infosys Foundation

Description: An initiative by Infosys Foundation to support female students in India who aspire to pursue undergraduate degrees in STEM (Science, Technology, Engineering, Mathematics) subjects.
Eligibility: Female students who are citizens of India and enrolled in the first year of their 4-year undergraduate course in the fields of engineering, medicine (MBBS), and other related STEM subjects at institutes of repute (NIRF accredited) are eligible.

Applicants must have obtained admission into the identified colleges and must have completed their Class 12. The annual family income of the applicants from all sources must be less than or equal to 8 lakh. Candidates must not have availed other scholarships for the same expenses
Prizes & Rewards: The selected candidates will receive a scholarship of up to 1 lakh per annum, covering tuition, living expenses, and study materials, for the duration of the course against paid receipts.
Last Date to Apply: 15-09-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/ISTS2

KSB Scholarship

Description: KSB Ltd through Care Charitable Trust invites applications from female students in their first year of a diploma in engineering or any polytechnic course to provide them with financial support for their studies.
Eligibility: Girls studying in the first year of a diploma in engineering or any polytechnic course. Students studying or having domiciles in and around Pune, Nashik, Ahmednagar, Satara, and Coimbatore. Students who have scored more than 60% marks in their previous classes are eligible to apply. Students' family income from all sources should be less than INR 8 lakh per annum. Children of employees of KSB Care Charitable Trust and Buddy4Study are not eligible.
Prizes & Rewards: Scholarship of INR 25,000 and mentorship support
Last Date to Apply: 16-09-2024
Short Url: www.b4s.in/aj/KSBMP1

buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి

ఐపీఎస్ ఆఫీసర్‌గా...

విష్వక్ సేన్ కథానాయకుడిగా శ్రీధర్ గంటా దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోంది. 'వీ.ఎస్ 13' వర్కింగ్ టైటిల్. గురువారం చిత్రీకరణ ప్రారంభించారు. కన్నడ నటి సంపద హీరోయిన్. ఈ సినిమాను సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. సెప్టెంబరు నుంచి రెగ్యులర్ షూటింగ్ జరగనుంది. గ్రామీణ నేపథ్యంలో విభిన్న



పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విష్వక్ నిజాయితీ గల ఐ.పీ.ఎస్ ఆఫీసర్ పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: కిశోర్‌కుమార్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్.



ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్‌లో గౌరవ అతిథిగా పాల్గొనేందుకు ఆహ్వానం అందిన నేపథ్యంలో రామ్‌చరణ్ తన కుటుంబంతో గురువారం మెల్‌బోర్న్ చేరుకున్నారు. పది రోజుల పాటు సాగే ఈ చలనచిత్రోత్సవంలో ఇండియన్ ఆర్ట్స్ అండ్ కల్చర్ అంబాసిడర్ పురస్కారాన్ని రామ్‌చరణ్ అందుకోనున్నారు.

కంటతడి పెట్టించిన కవిత



విలక్షణ నటుడు, గాయకుడిగా సుపరిచితుడైన ఆయుష్మాన్ ఖురానా పశ్చిమ బెంగాల్‌ను కుదిపేస్తున్న ట్రైనీ వైద్యురాలి హత్య ఘటనపై తన కలం ఝుళిపించారు. బాధితురాలి ఆవేదనకు అక్షరరూపం ఇచ్చిన ఆయన ఆ కవితను చదువుతున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా వైరల్ అయింది. అది విన్న మనసున్న ప్రతి మనిషి కళ్లు ఆర్తితో చెమర్చుతున్నాయి. 'నేనే అబ్బాయిని అయి ఉంటే గది తలుపు వేయకుండా నిద్రపోవచ్చు కదా' అంటూ మొదలైన కవిత మగవాడిగా ఉండడంలోని స్వేచ్ఛను, ఆడపిల్లలపై ఉన్న పరిమితులను వర్ణిస్తూ సాగింది. తన ఆవేదనను ఆయుష్మాన్ ఆవిష్కరించిన తీరుతో ఆ కవిత విన్న ప్రతి ఒక్కరూ ఆ వైద్యురాలి ఆవేదనను అనుభూతి చెందుతున్నారు. 'నిర్భయ హత్య ఘటన జరిగి 12 ఏళ్లు... అయినా మనలో మార్పు రాలేదు. ఇప్పుడు మళ్లీ అదే తరహా ఘటన' అని నటి కరీనా కపూర్ ఆవేదన వ్యక్తం చేశారు. అలియాభట్, ప్రీతిజింతా సహా పలువురు బాలీవుడ్ నటీనటులు ఈ ఘటనను ఖండించారు.

భావోద్వేగాల సమ్మేళనం




బండి సరోజ్‌కుమార్ కథానాయకుడిగా స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'పరాక్రమం'. ఈ నెల 22న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ కిషన్ మాట్లాడుతూ "సరోజ్ కుమార్ నిజాయితీ గల దర్శకుడు. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. "ప్రతీ కామన్ మ్యాన్‌కు కనెక్టయ్యే చిత్రమిది. ఈ సినిమా ఎన్నో భావోద్వేగాల సమ్మేళనం" అని దర్శకుడు బండి సరోజ్‌కుమార్ అన్నారు.



సమంత సమాధానం?

సమంత ఏం చేసినా సంచలనమే. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన సెల్ఫీ చర్చనీయాంశమైంది. ఇది నాగచైతన్య నిశ్చితార్థం తర్వాత ఆమె పోస్ట్ చేసిన తొలి ఫొటో కావడమే అందుకు కారణం. ఇందులో సమంత స్టైలిష్‌గా కనిపించారు. ఈ స్టిల్‌లో సమంత ఎడమ కణతపై మధ్యవేలును ఉంచారు. దర్శకుడు రాజ్ నిడమోరుతో డేటింగ్‌లో ఉన్నారంటూ తనపై వస్తున్న పుకార్లను పట్టించుకోబోనని శామ్ చెప్పకనే చెప్పారని కొందరు నెటిజన్లు అంటున్నారు. 'ది మ్యూజియం ఆఫ్ పీస్ అండ్ క్వైట్' అని రాసున్న టీషర్ట్‌ను సమంత ధరించారు. దీంతో ఈ కొటేషన్ ద్వారా కొందరికి సమంత సరైన సమాధానం చెప్పారని మరో అభిమాని వ్యాఖ్యానించారు.



దసరా బరిలో పొట్టేల్



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటించిన చిత్రం 'పొట్టేల్'. సాహిత్ ఎం. దర్శకత్వంలో నిశాంక్‌రెడ్డి, సురేశ్ కుమార్ సడిగె నిర్మించారు. గురువారం చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. దసరా సందర్భంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ పోస్టర్‌ను విడుదల చేశారు.

అక్టోబర్‌లో హారర్ థ్రిల్లర్



వెంకటసాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం 'ద డిజర్వింగ్'. ఈ సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌ను కోకా సింగ్ అరోర దర్శకత్వంలో వెంకటసాయి గుండ, తిరుమలేశ్ గుండ్రాత్, విస్మయ్‌కుమార్ కొత్తపల్లి నిర్మించారు. సమాజంలో జరిగే పలు అంశాలను ఆధారం చేసుకుని విభిన్నంగా తెరకెక్కింది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. 'ద డిజర్వింగ్'ను అక్టోబరు 1న విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

బాలల చిత్రం అభినవ్



భీమగాని సుధాకర్ గౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న బాలల చిత్రం 'అభినవ్'. సమ్మెట గాంధీ, సత్య ఎర్ర కీలక పాత్రలు పోషిస్తున్నారు. గురువారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "బాలకార్మిక వ్యవస్థను, గంజాయి మాఫియాను నిర్మూలించడమే ఈ సినిమా ప్రధాన కథాంశం. ఇది అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. ప్రేక్షకులను కట్టిపడేసే భావోద్వేగాలు ఈ సినిమాలో ఉన్నాయి. సామాజిక చైతన్యమే ఈ సినిమా ధ్యేయం" అని అన్నారు.

వినాయక చవితికి విడుదల



రాజ్‌తరుణ్, మనీషా కంద్కూర్ జంటగా నటిస్తున్న చిత్రం 'భలే ఉన్నాడే'. ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను జె.శివసాయి వర్ధన్ దర్శకత్వంలో ఎన్.వి.కిరణ్‌కుమార్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి సమర్పిస్తున్నారు. తాజాగా, మేకర్స్ ఈ సినిమా డేట్‌ను ప్రకటించారు. వినాయక చవితి సందర్భంగా ఈ చిత్రాన్ని సెప్టెంబరు 7న విడుదల చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది.

జీరోలో హీరోగా



నటుడు శివాజీ రాజా తనయుడు విజయ్‌రాజా హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'జీరో'. ఈ స్పోర్ట్స్ డ్రామాను లక్ష్మీనారాయణ దర్శకత్వంలో ఆర్.లక్ష్మణరావు, ఆర్.శ్రీను నిర్మిస్తున్నారు. ఇటీవలే ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తనికెళ్ల భరణి మాట్లాడుతూ "మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. తప్పక విజయం సాధిస్తుంది" అని చెప్పారు. "అన్ని వర్గాల ప్రేక్షకులకి ఈ సినిమా నచ్చుతుంది" అని దర్శకుడు లక్ష్మీనారాయణ అన్నారు. "ఈ సినిమాలో అందరికీ కనెక్ట్ అయ్యే ఆసక్తికర అంశం ఉంది" అని నిర్మాత ఆర్.లక్ష్మణరావు తెలిపారు.





తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు



సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్, సిబ్బంది



జనసేన పార్టీ కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న పార్టీ నాయకులు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న కౌన్సిలర్



ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

నేడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

తెనాలి రూరల్ ఆగస్టు 15: పట్టణంలో ఏర్పాటు చేసిన మూడు అన్న క్యాంటీన్ల సేవలను శుక్రవారం నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు తెనాలి నియోజవర్గ టీడీపీ కార్యాలయ వర్గాలు గురువారం ఓ ప్రకటన ద్వారా పేర్కొన్నారు. మాజీ మంత్రి, తెనాలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఈ క్యాంటీన్‌లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం తెనాలి మార్కెట్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్, చెంచుపేట గవర్నమెంట్ హస్పటల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్, బస్టాండ్ వద్ద ఉన్న అన్న కాంటీన్‌లను ఆలపాటి రిబ్బను కట్‌చేసి వాటి సేవలను పునఃప్రారంభించనున్నట్లు తెలిపారు. కూటమి పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని జయప్రదరం చేయాలని కోరారు.



కాంతమ్మకు, రజిత కుమారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న తహసీల్దార్ గోపాలకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ హెన్నాప్రియ

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు శుభాకాంక్షలు

తెనాలి రూరల్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు మండల తహసీల్దార్ గోపాలకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ హెన్నాప్రియలు సిబ్బందితో కలిసివెళ్లి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంచేసిన వారి కుటుంబ సభ్యులు కాంతమ్మ, రజత కుమారిల గృహాలకు వెళ్లి పుష్పగుచ్ఛాలు అందించారు.



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

కళల కాణాచి నూతన కార్యవర్గం ఎంపిక

తెనాలి అర్బన్, ఆగస్టు 15: పట్టణానికి చెందిన రంగస్థల సాంస్కృతిక సంస్థ కళల కాణాచి నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. బుర్రిపాలెం రోడ్డులోని బీసీ కాలనీలోని పట్టణ రంగస్థల కళాకారుల సంఘ భవనంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షుడిగా ప్రవాస భారతీయుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి, అధ్యక్షుడిగా సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, ఉపాధ్యక్షుడిగా చెరుకుమల్లి సింగారావు, ప్రధాన కార్యదర్శిగా సినీనటుడు గోపరాజు విజయ్, సహకార్యదర్శులుగా అయినాల మల్లేశ్వరరావు, కొండమూడి రమేష్, కత్తి సౌజన్య, కోశాధికారిగా దేవరపల్లి భవానీ, సభ్యులుగా సుబ్రహ్మణ్యం, వెంకటలక్ష్మి, మోహనరావు, వెంకటేశ్వరరావు, నారాయణ, సుదీర్‌బాబు, సోమేష్, వెంకటేష్, కిరణ్, హేమంత్, రాధ ఎన్నుకున్నారు. వివిధ విభాగాలకు ప్రతినిధులను నియమించారు. ఎంపికైన కార్యవర్గం 2027 వరకు కొనసాగుతుంది.




వృద్ధుల సమావేశంలో మాట్లాడుతున్న మానవత సంస్థ అధ్యక్షుడు రాంచంద్, సమావేశంలో పాల్గొన్న పెద్దలు

పెద్దల అనుభవాలు భావితరాలకు అందిస్తాం

● మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొలసాని రాంచంద్

తెనాలి అర్బన్, ఆగస్టు 15: పెద్దలు అనుభవ సారాన్ని బావి తరాలకు అందించేందుకు కృషి చేస్తామని మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కొలసాని రాంచంద్ చెప్పారు. ఎఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో గురువారం 70 ఏళ్లు పైబడిన పెద్దలతో ఆత్మీయ అనుభవాల వేదిక నిర్వహించారు. వివిధ రంగాల్లో అనుభవం ఉన్న వారి అంతరంగాలను వేదికలో ఆవిష్కరించారు. సంస్థ చేస్తున్న సామాజిక సేవల్లో పెద్దలు చెప్పిన ప్రతిమాట ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. రామమోహనరావు, కృపాచారి, బ్రహ్మం, సత్యనారాయణ, మల్లేశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాసబాబు, వెంకట్, కళ్యాణి, సోమయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఒన్‌టౌన్ సీఐగా మల్లికార్జునరావు



సీఐ మల్లికార్జునరావు

తెనాలి క్రైం, ఆగస్టు 15: ఒన్‌టౌన్ సీఐగా బి.మల్లికార్జునరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల స్పెషల్ బ్రాంచ్ సీఐగా పనిచేస్తూ బదిలీపై తెనాలి వచ్చారు. గతంలో రేపల్లె, చీరాల పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘీక కార్యకలాపాలపై పూర్తిగా నిఘా ఉంచి, చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

రాష్ట్ర పునఃనిర్మాణానికి పాటుపడతాం

ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు టౌన్, చేబ్రోలు, ఆగస్టు 15: రాష్ట్ర పునః నిర్మాణానికి పాటుపడతామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. గురువారం పొన్నూరు, చేబ్రోలు మండలాలో 78వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం ఇటికంపాడు రోడ్డులో ది పొన్నూరు ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ ఫేర్ సొసైటీ, మున్సిపల్ కార్యాలయం, 25వ వార్డు ఎంఎం మదర్సా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో 65మంది టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను నరేంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ప్రాణత్యాగ ఫలితమే స్వతంత్ర భారతావని ఏర్పాటు అన్నారు. వారి ఆశయ స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందన్నారు. గత పాలకుల అక్రమాలను ప్రశ్నిస్తే కులం పేరును అడ్డం పెట్టుకుంటున్నారన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి అధికారాన్ని అడ్డంపెట్టుకుని అక్రమ మార్గంలో అగ్రిగోల్డ్ ఆస్తులను కొన్నారని ఆరోపించారు. జోగి రమేష్ కుమారుడిని అరెస్టు చేస్తే సుభాషితాలు మాట్లాడుతున్నారని నాడు, చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించినప్పుడు ఈ సూక్తులు ఎక్కడిపోయాయని ప్రశ్నించారు. సమాజంలో అల్లజడులు సృష్టించి పబ్బం గడుపుకునే విధంగా ప్రతిపక్ష నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అన్న క్యాంటీన్లు ప్రారంభించక ముందే పేదలు, గుప్పెడు మెతుకులు తినక ముందే విమర్శలకు పాల్పడటం వైసీపీ నాయకుల అవివేకాని నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త వడ్రాణం మార్కండేయ బాబు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పొన్నూరు పట్టణంలోని సివిల్, క్రిమినల్ కోర్టులో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. పట్టణంలోని అర్బన్, రూరల్ పోలీస్‌స్టేషన్లు, తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, చేబ్రోలు ప్రెసిడెన్సి స్కూల్ తదితర కార్యాలయాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో....

తెనాలి అర్బన్, ఆగస్టు 15: సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించారు. వివిధ రంగాల్లో సేవలు అందించిన వారిని సన్మానించారు. ఎందరో మహనుభావులు త్యాగాలు చేసిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్య వీరుల త్యాగాలతో వచ్చిన స్వేచ్ఛ స్వాతంత్ర్యం నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని చెప్పారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● తెనాలి అర్బన్, ఆగస్టు 15 : పట్టణంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్వాంతంత్ర్య యోధుల త్యాగాలను కీర్తించి భావితరాలకు స్ఫూర్తి కావాలని పలువురు పిలుపునిచ్చారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ నుంచి ట్రాన్స్ కో ఈఈ చిరంజీవి ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. మారీసుపేట కాంగ్రెస్ కార్యాలయంలో ఇన్‌చార్జి డాక్టర్ చందు సాంబశివుడు, పొన్నూరు నాగసూర్య శశిధరరావు తదితరులు జాతీయ జెండాను ఎగరవేశారు. చెంచుపేట కేఎస్ఎం హైస్కూల్‌లో ఆటల పోటీల్లో విజేతలకు కౌన్సిలర్ బోయపాటి అరుణ బహుమతులు అందజేశారు. కౌన్సిలర్ మానసరెడ్డి, దాత రావి భగవత్‌దత్ పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బీసీ సంఘ కార్యాలయంలో మేడిబోయిన గంగా, బీష్మా పాములు జెండా ఎగురవేశారు. జేఎంజే కళాశాలలో ప్రొఫెసర్ గుజ్జర్లమూడి కృపాచారి జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ షైనీ, అమూల్ మేరీ, యోజిత, కరిమున్నిసా, పాటిబండ్ల హేమలత, ఉమామహేశ్వరి, సుధాకరయ్య తదితరులు పాల్గొన్నారు. వన్-కె రన్ నిర్వహించారు. నాజరుపేట అరవింద విద్యా కేంద్రంలో దీప్తి పబ్లికేషన్ ఎండీ ఆంజనేయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డైరెక్టర్ సంపూర్ణ అధ్యక్షతన జరిగిన సభలో దివ్య దీపిక, ది ట్విన్ ఎవేటర్స్ ఆఫ్ ది వరల్డ్ పుస్తకాలను ఆవిష్కరించారు. వింధ్య, సురేంద్ర, నాగమల్లేశ్వరి, బాషా, సురేష్, మోహనరావు, నిర్మల తదితరులు పాల్గొన్నారు. కృష్ణ బలిజ సంఘం ఆధ్వర్యంలో న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, మద్ది మల్లికార్జునరావు, కావేటి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. షారోన్ టాలెంట్ స్కూల్‌లో అస్సాం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ సార్జెంట్ ఎ.రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మేరిబెనర్జీ, ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టతను వివరించారు.



జాతీయ జెండాను ఎగరవేస్తున్న నరేంద్ర కుమార్



మహాత్ముని వేషధారణలో విద్యార్థి పొడుగు కిరణ్‌సాయి

● తెనాలి అర్బన్: రైల్వే స్టేషన్‌లో దేశ విభజన గాయాల స్మరణ దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శన గురువారం ముగిసింది. రైల్వేశాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విభాగం ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శనను ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు.

● కొల్లిపర, ఆగస్టు 15: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సిద్ధార్థ పతాకావిష్కరణ చేయగా ఎంపీటీసీ సభ్యులు,అధికారులు పాల్గొన్నారు. టీడీపీ తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి గురువారం వల్లభాపురం హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.

● పెదకాకాని, ఆగస్టు 15 : పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆలయ ఈవో శ్రీరామ వరప్రసాదరావు ఎగరవేసి సెల్యూట్ చేశారు.

● పెదకాకానిలోని దేవదాయశాఖ రాష్ట్ర ట్రిబ్యునల్ కోర్టులో 78వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ చైర్మన్ కేవీఎల్ హరినాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ట్రిబ్యునల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, స్టాండింగ్ కౌన్సిల్స్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● తెనాలి రూరల్, ఆగస్టు 15: పట్టణంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ ప్రఖర్‌జైన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గోపాలకృష్ణలు జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చేశారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు జాతీయజెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలువురు జనసైనికులు పాల్గొన్నారు. పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక జాతీయజెండాను ఎగురవేసి సెల్యూట్ చేశారు. కమిషనర్ శేషన్న, పలువురు కౌన్సిల్ సభ్యులు,ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని కొలకలూరు శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కడియాల సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధులపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మండలంలోని నందివెలుగులో మేముసైతం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 2023-24 సంవత్సరాలకు గానూ మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందించారు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దూళిపాళ్ల పవన్‌కుమార్ హాజరై ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీచేశారు.

అంజయ్య సేవలు స్ఫూర్తిదాయకం

● ఎమ్మెల్సీ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్

తెనాలి రూరల్, ఆగస్టు 15: తల్లిదండ్రుల పేరిట ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రతి ఒక్కరికీ పాలడుగు అంజయ్య వారి కుటుంబసభ్యులు స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాసరావు ప్రశంసించారు. గురువారం మండలంలోని పెదరావూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో పాలడుగు రంగయ్య, అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ రజతోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యలో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులకు ట్రస్ట్ తరుపున అభినందనలు తెలుపుతూ ప్రోత్సాహక బహుమతిగా ఒకొక్క విద్యార్థికి రూ.5000వంతున నగదు, మెమోంటోలు అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, మాజీ మిర్చియార్డు చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరిట ట్రస్ట్ స్థాపించడమే కాకుండా వాటి ద్వారా గత 25 సంవత్సరాలుగా సేవలందించడం గొప్ప విషయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక మందికి సేవ చేస్తున్న గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా సమాజంలో కీర్తిప్రతిష్టలు పొందుతున్నాడన్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏటా విద్యనభ్యసించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా ప్రోత్సాహక నగదు బహుమతులు అందిస్తున్నారని చెప్పారు. అదే విధంగా పేదలకు ఆర్థికసాయం, ఆలయాల్లో దూప, దీప నైవేద్యాలకు అవసరమైన సామగ్రిని సమకూర్చడం, భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేయడం చేస్తున్నారన్నారు. ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న అంజయ్య, నాగరాజకుమారి దంపతులు, వారి కుటుంబసభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సభ అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కర్రి హరినాథరెడ్డి, ఈదర రామారావు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఈదర వెంకటపూర్ణచంద్, అనంత లక్ష్మీనారాయణ, మాజీ గుంటూరు మిర్చియార్డు చైర్మన్ వెన్నసాంబశివరెడ్డి, మారౌతు సీతారామయ్య, రావూరు సాల్మాన్, షైలా వెంకటరామరాజు, స్కూల్ హెచ్ఎం సరళ, ఇతర అధ్యాపక సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్న అతిథులు

ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా కోటేశ్వరరావు

కొల్లిపర, ఆగస్టు 15: మంత్రి నారా లోకేశ్ చేతులు మీదుగా ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా బి.కోటేశ్వరరావు గురువారం అవార్డు అందుకున్నారు. కోటేశ్వరరావును తహసీల్దార్ సిద్ధార్థ, ఆర్ఐ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, వీఆర్వోలు, వీఆర్ఏలు అభినందించారు.

ఆధ్యాత్మిక నిర్మాణాలకు పంచాయతీ అనుమతులివ్వాలి

● డాక్టర్ జోసఫ్ మోసిగంటి



మంత్రి నారా లోకేశ్‌కు వినతిపత్రం అందచేస్తున్న డాక్టర్ జోసఫ్

పొన్నూరు టౌన్, ఆగస్టు 15: ఆధ్యాత్మిక ఆలయాల నిర్మాణాలకు పంచాయతీల్లోనే అనుమతులు ఇచ్చేలా జీవోను ఇవ్వాలని మంత్రి నారా లోకేశ్‌కు వినతిపత్రం అందచేసినట్లు ఆంధ్రప్రదేశ్ జీసెస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ జోసఫ్ మోసిగంటి గురువారం తెలిపారు. ఆలయ నిర్మాణాలకు వైఎస్ జగన్ పంచాయతీ పర్మిషన్లు ఇవ్వలేదన్నారు. ఆధ్యాత్మిక ఆలయాలు నిర్మించుకోవాలంటే ప్రస్తుత జీవో ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి కావాలన్నారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం దీనిని సులభతరం చేస్తూ పంచాయతీ పర్మిషన్ చాలు అని జీవో ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అదేవిధంగా జీవో ఇవ్వాలని మంత్రి లోకేశ్‌ను కోరినట్లు చెప్పారు.



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో తెనాలి పానీ పూరీ వ్యాపారి మొఘావత్ చిరంజీవి

ఢిల్లీలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న పానీపూరీ వ్యాపారి

తెనాలి రూరల్, ఆగస్టు 15: తెనాలి బాలాజీరావుపేటకు చెందిన పానీపూరి వ్యాపారి మొఘావత్ చిరంజీవి రాష్ట్రపతి ద్రౌపతిముర్ము ప్రత్యేక ఆహ్వానం మేరకు శుక్రవారం ఢీల్లీలో జరిగిన స్వాతంత్ర్యవేడుకల్లో పాల్గొన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ కింద మెప్మా ద్వారా రుణం పొంది పానీ పూరి వ్యాపారం నిర్వహిస్తూ కష్టమర్ల వద్ద డిజిటల్ పేమెంట్స్‌ను స్వీకరిస్తూ తీసుకున్నరుణాన్ని సకాలంలో చెల్లింపులు జరపడంతో ఆయనకు ఈ అరుదైన అవకాశం దక్కింది.



మంత్రి నారా లోకేశ్, సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ నుంచి ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకుంటున్న డీటీ ఫణికుమార్, గోపిశెట్టి అశోక్ కుమార్

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు

పొన్నూరు టౌన్, చేబ్రోలు, ఆగస్టు 15: విధి నిర్వహణలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించనందుకు కాను రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అందించే ఉత్తమ సేవా అవార్డులు పొన్నూరు, చేబ్రోలు మండలాల ఉద్యోగులు గురువారం అందుకున్నారు. నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీవీఎల్ ఫణికుమార్ మంత్రి నారా లోకేశ్, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకున్నారు. చేబ్రోలు మండలంలో డిప్యూటీ తహసీల్దార్ వి.ప్రణతికి ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. అలాగే సబ్‌కలెక్టర్ ప్రఖర్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్ గోపిశెట్టి అశోక్ కుమార్, పి.లక్ష్మిలు ఉత్తమ ఉద్యోగుల అవార్డులు అందుకున్నారు. అవార్డులందుకున్న ఉద్యోగులను సహచరులు అభినందించారు.

హైలెవల్ చానల్‌కు నీరందించాలని రైతుల వినతి

తెనాలి రూరల్, ఆగస్టు 15: మండలంలోని కొలకలూరు, ఖాజీపేట, తంగెళ్లమూడి, అనంతారం గ్రామాలకు సాగునీరందించే హైలెవల్ ఛానల్ (పంట కాలువకు) నీరు వదలాలని రైతులు ఇరిగేషన్ శాఖ అధికారులకు విన్నవించారు. శుక్రవారం హాఫ్‌పేట, కాజీపేట వద్ద జరుగుతున్న పూడిక తీత పనుల వద్దకు వచ్చిన అధికారులను రైతులు కలిసి నీరందించాలని కోరారు. గత సంవత్సరం కూడా సకాలంలో నీరందించక పంటలు దెబ్బతిన్నాయని గుర్తుచేశారు. ఇప్పటికే పంటలు సాగు ప్రారంభమైందని త్వరితగతిన నీరు అందించేలా చూడాలని రైతులు కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తెనాలి రూరల్, ఆగస్టు 15: ఎలకలమందు తిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని తేలప్రోలుకు చెందిన షేక్ జాకీర్ హుస్సేన్ (25) అతడి ఫైనాన్స్ కార్డు ద్వారా స్నేహితుడికి లోన్ ఇప్పించాడు. తీసుకున్న లోన్‌కు సంబంధించిన నగదును అతడు సకాలంలో చెల్లించకపోవడంతో మనస్థాపం చెంది ఈ నెల 8న ఎలుకల మందు తిన్నాడు. గమనించిన కుటుంబసభ్యులు విజయవాడలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడి భార్య గర్భవతి. కుటుంబసభ్యులు అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



మంత్రి లోకేష్ నుంచి అవార్డు అందుకుంటున్న ట్రాన్స్ కో ఈఈ చిరంజీవి



రోటరీ క్లబ్ సభ్యుల జెండా వందనం



కాంగ్రెస్ నాయకుల జెండా ఆవిష్కరణ



పెదకాకానిలోని దేవదాయశాఖ రాష్ట్ర ట్రిబ్యునల్ కోర్టులో ...

మహాత్ముని వేషధారణలో అలరించిన కిరణ్‌సాయి

తెనాలి రూరల్, ఆగస్టు 15: స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని తెనాలికి చెందిన విద్యార్థి పొడుగు కిరణ్‌సాయి జాతిపిత మహాత్మగాంధీ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నాడు. కొల్లాయి ధరించి గాంధీమహాత్మునిలా కర్రచేతభూని వందేమాతరం అంటూ తెనాలి వీధుల్లో తిరుగుతూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. విద్యార్థి తండ్రి బ్రహ్మం టింకరింగ్ వర్కు చేస్తూ తనకు దేశం కోసం ఆనాడు మహాత్ముడు చేసిన పోరాటాలను తెలుపుతూ తనలో దేశభక్తి భావాన్ని పెంపొందించారని ఆయన స్ఫూర్తితోనే గాంధీమహాత్ముని వేషధారణలో వచ్చానని చెప్పాడు.

కేపీఎల్‌పీలో రోబోటిక్ సైన్స్ ఎక్స్‌పో ప్రారంభం

గుంటూరు(విద్య), ఆగస్టు 15: దేశ అభ్యున్నతికి సాంకేతిక పరిజ్ఞానం దోహదపడాలని ఈ దిశగా విద్యార్థులు కృషి చేయాలని శ్రేష్ఠ హాస్పిటల్ డైరెక్టర్ గొట్టిపాటి నాగార్జున అన్నారు. గురువారం జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ స్కూల్లో రోబోటిక్ సైన్స్ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. ప్రపంచం మొత్తం ఇప్పుడు ఏఐ కోడింగ్, మిషిన్ లెర్నింగ్ వంటి సాంకేతికతపై ఆధారపడి ఉందని భవిష్యత్తులో ఆయా రంగా ల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విస్తృతం కానున్నాని తెలిపారు. వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో రోబోటిక్ పాత్ర విస్తృతం కానుందని తెలిపారు. అనంత రం స్వాతంత్ర్య దినోత్సవాల్లో డాక్టర్ గొట్టిపాటి నాగార్జున పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ రత్తయ్య పాల్గొన్నారు.

నాట్కో ట్రస్ట్‌కు 'బెస్ట్ హెల్త్ కేర్ సర్వీస్ అవార్డ్'

● మంత్రి లోకేశ్ నుంచి అవార్డు అందుకున్న సదాశివరావు

గుంటూరు (మెడికల్) ఆగస్టు 15: జిల్లా వైద్య ఆరోగ్య రంగంలో నాట్కో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి లోకేష్ ప్రశంసించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో జిల్లా హెల్త్ కేర్ సర్వీస్ అవార్డును నాట్కో ఫార్మా వైస్ ప్రెసిడెంట్ (కార్పోరేట్ వ్యవహారా లు) నన్నపనేని సదాశివరావుకు అందజేశారు. సదాశివరావుతో పాటు ప్రభుత్వాస్పత్రిలోని నాట్కో కేన్సర్ సెంటర్ సమన్వయకర్త యడ్లపాటి అశో క్ కుమార్ కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా నాట్కో సేవలను మంత్రి లోకేష్ అభినందించారు. నన్నపనేని సదాశివరావు విలేకర్లతో మాట్లాడుతూ అతి త్వరలో ప్రభుత్వాస్పత్రిలో నాట్కో కేన్సర్ సెంటర్ విస్తరణ పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.

మానవత్వం చాటుకున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

● డివైడర్‌పై పడి ఉన్న వ్యక్తిని నిర్మల్ హృదయ్‌కు తరలింపు

గుంటూరు, ఆగస్టు 15 : డివైడర్‌పై పడి ఉన్న వ్యక్తిని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు నిర్మల్ హృదయ్‌లో చేర్పించి మానవత్వం చాటుకున్నారు. జీజీహెచ్ జనరల్ హాస్పిటల్ డివైడర్ పక్కన గుర్తుతెలియని సుమారు 60 సంవత్సరాల వ్యక్తి నిస్సహాయ దీనస్థితిలో ఉండగా సహృదయ సేవా సంస్థ నిర్వాహకుడు శుద్ధపల్లి రవీంద్రబాబు, పచ్చల కోటేశ్వరరావు, వాసవి సేవా సంస్థ ప్రతినిధి ఏల్చూరి సురేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మీరావలి తదితరులు వెంటనే అతడిని బ్రాడీపేటలో గల నిర్మల్ హృదయ్ ఆశ్రమంనకు తరలించారు. వెంటనే వారు స్పందించి డాక్టర్ చేత ప్రథమ చికిత్స చేసి అతని ప్రాణాలను కాపాడారు. మానవత్వం చాటుకున్న సహృదయ సేవ సంస్థ సభ్యులు పలువురు ప్రశంసించారు.